# మామిడి తోటలు

పండా నాగేంద్ర త్రినాధ్



శ్రీధర్ నరసాపూర్ ఎక్స్‌ప్రెస్ దిగాడు.

స్టేషన్‌లో అడుగుపెట్టి రెండు కళ్ళకూ పని చెప్పాడు. చుట్టూ ఓసారి కలియతిరిగాడు. దాదాపు 5 సంవత్సరాలు అయివుంటుంది తాను తాతగారి ఇంటికి వెళ్ళి. మధ్యలో రెండు మూడు పెళ్ళిళ్ళు వచ్చినా చదువు బిజీలో వారి పిలుపును మన్నించలేకపోయాడు. సిటీలో కనబడని ప్రేమ, పల్లెల్లో దొరుకుతుందని శ్రీధర్ విశ్వాసం.

పి.జీ పూర్తి కావటంతో ఉద్యోగం వెతుక్కోవాలి ఇక. ఒకసారి తాతగారి ఇంటికి వెళతానని చెప్పి వచ్చాడు. స్టేషన్ బయటకు రాగానే సంబరపడ్డాడు. ఇక్కడ కూడా ఆటోలు బాగానే పెరిగాయి. గతంలో అయితే రిక్షావాళ్ళను తట్టుకోవటం కొంచెం కష్టంగానే ఉండేది.

సీతారాంపురం వెళ్ళడానికి

ముప్పయిరూపాయిలకు బేరమాడాను. "నిరుడయితే ఇదే కిరాయి అరవై రూపాయిలు ఉండేదండి. అన్నీ పెరుగుతున్నా మాకీ కిరాయిలు తగ్గిపోతున్నాయి. రేటూ పడిపోతున్నది" నసిగాడు ఆటో వాలా.

ఆటోలకి గిరాకీ లేకపోవటేమిటి.... భలే చెబుతున్నావు".

నిజమే సార్, ఆటోలు పెరిగాయి. పైగా అటునుంచి కారయిలు కూడా వస్తున్నాయండి. రద్దీ పెరిగింది".

ఎందుకో..

"ఈ మధ్య ఆ వూళ్ళోకి ఇంజనీరింగ్ కాలేజి వచ్చింది లెండి."

ఆటో గోతులు గొప్పుల్లో నుంచి పోతున్నది. రోడ్డు పక్కల చూస్తే శ్రీధర్‌కు ఏదో వెలితిగా కనబడింది. దారి పక్కన చాలా పూరిపాకలు ఉండేవి. తీసేసినట్లున్నారు. ప్రపంచబ్యాంకు రూల్సు ప్రకారం ఇప్పుడు రోడ్డు పక్కన పాకలు ఉండకూడదనుకుంటా! ఎక్కడా రోడ్డు పక్కన గుడిసెలు ఉండటంలేదు. అరె..... 200 ఏళ్ళు దాటిన పెద్ద వృక్షాలు సైతం నరికేసారు. ఓ చిన్న మొక్క వేసి చేట భారతమంత ప్రసంగం చెబుతారు. రోడ్డు వెడల్పు పేరుతో పెద్ద చెట్లను తీసేస్తారు. ఆ జాగాలో హైటెక్ బస్సులు, హయ్యర్ బస్సులు పెట్టి కడుగుతారు. చెట్లు ఎందుకు నరుకుతారో తెలియదు... అస్సలు బోధపడదు. తనదైన శైలిలో శ్రీధర్ లోలోన బాధపడ్డాడు.


★★★

"బావున్నావా... బాబూ"

బానే ఉన్నా అత్తయ్యా... వెంకు ఏడి శ్రీధర్ అడిగాడు.

"మార్నింగ్ ట్యూషన్‌కని టౌన్‌కు వెళ్ళాడు... అటునుంచి అటు జిమ్‌కు వెళతాడు. తర్వాత నెట్‌లో ఏదో చేస్తున్నాడట అని చెబుతాడు. నాకు మాత్రం ఎక్కువ మార్నింగ్ షోలకు వెళుతున్నాడేమోననే అనుమానం" ఉన్నదున్నట్లు చెప్పినట్లుగా ఆమె ఫేస్ పెట్టింది.

"మీ ఊరు బాగా మారిపోయింది. బాగా పెద్ద



## అల్లరి

నాకు అల్లరిచేసే వాళ్ళు ఎవరైనా ఇష్టమే! మగవాళ్ళు అల్లరిచేస్తే కొంతమంది ఆడవాళ్ళు భయపడిపోతారు. నేను అలాకాదు ఎంజాయ్ చేస్తాను.

కౌంటర్ ఇచ్చేస్తాను. మనం భయపడితే దాన్ని డిసెడ్వాంటేజ్‌గా తీసుకుంటారు. కౌంటర్ ఇస్తే వాళ్ళు ఎంజాయ్ చేస్తారు. పైగా లోలోపల మనపట్ల భయంతోనే వుంటారు. ఏమంటారు? అంటోంది సంఘవి. (రివర్సయితే తెలుస్తుంది)

రోడ్లు వేసారు. వెహికల్సు కూడా పెరిగాయి".

మీ తాతగారుండగా వచ్చినవాడివి. ఆయనపోయే ఐదు సంవత్సరాలు అయ్యింది. పైగా ఈ ఊళ్ళో మంత్రిగారి బంధువులున్నారు. దాంతో మాకు ఏపనైనా ఇట్టే అయిపోతుంది" కొంత రహస్యంగానే అన్నట్లు చెప్పిందామె.

"మీ పెరటిలో గేదెలు, ఎడ్లు చాలా ఉండేవి. ఇప్పుడు కోళ్ళు కూడా కనబడటం లేదు. ఆ పశువుల సాల తీసేసారా?"

"ఇంకా పాడి ఎక్కడ నాయనా. ఎవరు మాత్రం చేయగలం. పైగా వాటిని మేపటం ఎంత కష్టంగా తయారయిందో. అందుకే దూళ్ళశాల తీసేసాం. కారు షెడ్డు కట్టించారు మీ మావయ్య".

"ఏ కారు కొన్నారు?" శ్రీధర్ ఆదుర్దాగా అడిగాడు.

"ఏదో నైంటీ మోడల్ మారుతట. అదే తినేస్తుంది మమ్మల్ని. దీనికన్నా ఆ గేదెలు నయం. కాసిని పాలన్నా ఇచ్చేవి. అలాగంటే మా మావయ్యకు పెద్ద కోపం".

"మావయ్య ఎప్పుడు వస్తారో"

"ఆసుపత్రికని వెళ్ళారు. రోజా షుగరు... బి.పీ టెస్ట్ చేయించుకోవాలిగా!"

"ఇంకా మావయ్యకు ఫిఫ్టీ రాలేదు కదా! అప్పుడే జబ్బా... పల్లెల్లో ఉన్నా జబ్బులకు భేదం లేనట్టు ఉంది" శ్రీధర్ మనస్సులోనే అనుకున్నాడు.

★★★

"వెంకూ ఇవాళ తోటకు వెళదాం. చూసి చానాళ్ళయ్యింది. సరేనా!"

"ఓకే బాబు... రాజధాని నుంచి వచ్చావు. నీమాట కాదనే ధైర్యం ఉందా నాకు" నవ్వుతూ అనేసాడు.

"ఈలోగా నాకు కంప్యూటర్ క్లాస్ ఉంది. చూసుకొస్తాను."

"ఎలాగైనా నువ్వు బాగా బిజీ అయిపోయావ్‌లే వెంకూ"


"ఏం చేస్తాం చెప్పు కాదంటే ఇంట్లో వాళ్ళకి కోపం. మా నాన్న అసలే వూరుకోడు".

"అతను అమెరికా వెళ్ళాడు. ఇతను కెనడాలో ఉన్నాడంటారు. ఎలాగైనా నన్ను స్టేట్స్ పంపేయాలని ఆయన తపన. అందుకే ఈ పరుగులు. ఇప్పుడు జావాలో ఉన్నాను. ఇప్పటికే జావాగారిపోయాను." వెంకూ తన స్వగతం చెప్పుకున్నాడు.

సాయంత్రం ఇద్దరూ తోటకు వెళ్ళారు. పదెకరాల తోటలో రకరకాల మామిడి కాయల చెట్లున్నాయి. బంగెనపల్లి, కొబ్బరి మామిడి, నీలాలు బాగా పెద్దవిగా తయారయ్యాయి. కొన్ని కాయలు చెట్టునే ముగ్గటంతో మంచి వాసన వస్తున్నాయి. మొత్తం తోటంతా తిరగారు. శ్రీధర్ సరదా ఆపుకోలేక కింద కొమ్మలు పట్టుకుని వేలాడుతో బాల్యాన్ని గుర్తుచేసుకున్నాడు.

"ఏదైనా ఉందేమో చూడు కొన్ని కాయలు కోద్దాం" శ్రీధర్ ఆదుర్దాగా అన్నాడు.

"నీకు కావాలంటే ఒకటి రెండు కోసుకో... అదీ తప్పనుకో... తోట ఏటా లీజ్‌కు ఇచ్చేస్తాం. అందువల్ల వాళ్ళే కోసుకుంటారు. మనకు 300



## అర్థం పర్థం లేని బిరుదులు

*అభిషేక్ బచ్చన్‌ని కొత్తగా 'సంజీవ్ కుమార్ ఆఫ్‌దా మిలీనియం' అంటున్నారు. ఇంతవరకు ఒక్క హిట్టు లేదు. అమ్మాయిల్ని చూస్తే ఆమడదూరం పారిపోతాడు. మరీ టైటిలు ఎందుకిచ్చినట్లు? ఇలాంటి అర్థం పర్థం లేని బిరుదులు ఇక ముందైనా మానుకోవాలి.*

కాయలు ఇస్తారు. 200 సపోటారు ఇవ్వాలి" వెంకు తోట గురించి చెప్పాడు.

"తోట మీరు స్వంతంగా చేయటంలేదా?"

"ఈరోజుల్లో కష్టం. అందుకే లీజ్‌కు ఇచ్చేసాం"

"ఎందుకని?"

"అందరం బిజీ కదా. తోట ఎవరు చూస్తారు. మాకు అవసరమైనా టౌన్ నుంచే తెస్తాం."

"స్వంతంగా చేసుకుంటే లాభంకదా" శ్రీధర్ సూచించాడు.

"ఎక్కడ కుదురుతుంది. సాయంత్రం అయ్యేసరికి నాన్న క్లబ్‌కు వెళతాడు. నాకు లంచ్, డిన్నర్ బ్రేక్స్ తప్ప రాత్రి 10 గంటలవరకూ కంప్యూటర్సు, ఇతర క్లాసులు ట్యూషన్సుతోనే సరి. ఇక తీరిక ఏది. అందుకే సొంత సాగు సాగటంలేదు."

"అర్రే. తాడినుంచి కల్లు తీస్తున్నాడు. భలే దొరికాడు. ముంజెలు కోయిద్దాం పిలు పిలు మళ్ళీ దిగిపోతాడు".


ముంజెలు ఏం తింటాం శ్రీధర్. వాడు చిగురుకల్లు అమ్ముకునే బిజీలో ఉన్నాడు. పైగా ముంజెలు చెరగమంటే పెద్ద పోజిస్తాడు. ఇంటికి పోయి కోక్ తాగుదాం, పద వెళ్దాం."

"అప్పుడేనా?"

"ఈ పిచ్చి తోటలో ఎంతసేపు ఉండగలం. ఇంటికిపోతే క్రికెట్‌మ్యాచ్ చూడొచ్చుగా. ఇక నడుద్దామా" శ్రీధర్ అయిష్టంగానే ఊ అన్నాడు.

శ్రీధర్‌కి నిద్ర రావటంలేదు. వేసవిలో నేటికీ ఈ పల్లెకు పెద్దగా తేడా కనబడలేదతనికి. పైగా రాత్రివేళ నాలుగుగంటలు పవర్‌కట్. కరెంట్ సమస్య మరీ భయంకరంగా తయారయ్యింది.

## సేవకుల సత్కారం



దేవదాసు చిత్రం చూసిన వారికి ఎవరికైనా జానేదేవో భాయ్ మాట గుర్తుకొస్తుంది. ఆ మాటని అంత అందంగా అర్థవంతంగా అన్న నటుడు పేకేటి శివరామ్. నటుడిగా అడపా, దడపా మంచి చిత్రాలు చేసినా దర్శకుడిగా సమర్థుడనిపించుకున్నాడు. ముఖ్యంగా విదేశాల్లో షూటింగ్స్ నిర్వహణలో సిద్ధ హస్తుడనిపించుకున్నాడు పేకేటి. ఎనిమిది పదులు నిండనున్న పేకేటిని ప్రభుత్వం సముచిత రీతిని సత్కరించవలసిన అవసరం ఉంది. ఒక సీనియర్ నటుడు బ్రతికి వున్నప్పుడు అందించిన పురస్కారాలకే నిజమయిన విలువ దక్కుతుంది. ఆ నటుడికి కూడా తృప్తి మిగులుతుంది.

దోమలు చూస్తే బాగా ఎక్కువ.

తాతగారి హయాంలో చెట్టు కింద మంచం వేసుకుపడుకుంటే భలేగా నిద్రపట్టేది. ఈ ఇంటికి అప్పుడు కరెంట్ వేయించనేలేదు. ఇంటినిండా మామిడిపళ్ళు, సపోటాలు, జీడిగింజలుండేవి. ధాన్యం రాశులు చుట్టూ కనబడేవి.

పగలంతా ముంజెలతో చేసిన బండి దొర్లించేవాళ్ళం. మధ్య మధ్యలో తోటల్లో చిరు దొంగతనాలు. మామిడికాయలు ఎంత పుల్లగా ఉన్నా తినేసేవాళ్ళం. మధ్యలో వేరుశెనగ కుదుళ్ళు లాగటం, ఆ తర్వాత రైతులు తరమటం.

శ్రీధర్‌కు గతం గుర్తువచ్చి ఆనందం ఆ తర్వాత బాధ కల్గాయి. ఇపుడా వాతావరణమే లేదు. సిటీలో తప్పక బిజీగా తిరిగే మాకు ఏదో పనిపెట్టుకుని పల్లెటూరి నుంచి నిత్యం సిటీకి వెళ్ళి తిరిగే వీళ్ళకు తేడా ఏమిటి. అందుకే శ్రీధర్ తన ట్రిప్‌ను ఎంజాయ్ చేయలేకపోయానని ఫీలయ్యాడు. ఎంత ఆదుర్దాగా వచ్చాను అంతా నిరాశే కనబడింది.

సిటీలో ఉంటూ ఏదో అందుకోవాలనే తపనమాది. పల్లెటూళ్ళో ఉండి ఎలాగైనా పైకి ఎగబాకాలనే ఆర్తితో వీళ్ళు. అంతా బిజీ అయిపోయాం.

జ్ఞాపకాలు... నిరాశ... కలబోసి నిట్టూర్చాడు శ్రీధర్.

★★★

"అప్పుడే వెళ్ళి పోవటమేమిటి... భలేవాడివే... ఏం బోర్‌గా ఉందా".

"అదేం లేదు మావయ్యా."

"పోనీ వి.సి.డి. చూడు, కొత్త ఇంగ్లీష్ పిక్చర్సు చాలా ఉన్నాయి కదా. లేకపోతే వెంకూ కంప్యూటర్సు గేమ్స్ ఉన్నాయి. అదే కాలక్షేపం కాగలదు."

సిటీలో రాజా ఇదే పని. శ్రీధర్ మనస్సులోనే అనుకున్నాడు.

"లేదు మావయ్యా. నేను కూడా జాబ్ వెతుక్కోవాలి కదా అందుకే వెళుతున్నాను."

"అయితే కాస్సేపాగు... వెంకూ వస్తాడుగా. బైక్ మీద నిన్ను స్టేషన్‌లో దించేస్తాడు."

"నేను సెంటర్‌కి వెళ్ళి తనను పికప్ చేసుకుంటాను. బై.. అంటూ మృధువుగా చెబుతూ బయటకు కదిలాడు. అయితే మనసారా మాత్రం కాదు. అతని మదిలో ఆలోచన వేరు.

అలా రెండు మూడు తోటలు సరదాగా తిరిగి మామిడి తోటలను పలకరించి వెళ్ళాలి. మళ్ళీ తాతగారువూరు రావాలనిపిస్తుందో లేదో శ్రీధర్‌కు అనుమానం కలిగింది. అందుకే ఆటో పిలవకుండా బ్యాగ్ భుజాన వేసుకుని తోటల్లోంచి నడక ప్రారంభించాడు. ఒక్కసారి మనసారా మామిడి తోటలు చూసి రైలెక్కుతాను. మదిలో నిర్ణయించుకుని శ్రీధర్ ముందుకు సాగాడు.

❁

